జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

- విలేకరుల సంక్షేమానికి పెద్దపీట
- అర్హులందరికీ ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తాం
- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట, అక్టోబర్ 21: జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. పట్టణంలో శనివారం పాకాల జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ ప్రథమ వార్షికోత్సవ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ సర్కారు కృషి చేస్తున్నదన్నారు. అర్హులందరికీ ఇంటి స్థలాలు, డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మించి ఇస్తామని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర మరువలేనిదన్నారు. సీఎం కేసీఆర్ జర్నలిస్టులను అన్ని విధాలా ఆదుకుంటున్నారని తెలిపారు. జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను బీఆర్‌ఎస్ మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలా కృషి చేస్తున్న తనను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుడు గోగుల రాణాప్రతాప్‌రెడ్డి, శివుడు, అశోక్, కిరణ్, సదానందం, ఆనందరరావు, సురేశ్, రాజేందర్, గోపి, రడం శ్రీనివాస్, సాగర్, స్వామి, రాజు, సత్యనారాయణ, మోహన్, పవిత్రన్, అనిల్, చంద్రమౌళి, రాజు పాల్గొన్నారు.

పెద్దికి పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి సన్మానిస్తున్న జర్నలిస్టులు

నర్సంపేటరూరల్: మాట్లాడుతున్న క్లస్టర్ ఇన్‌చార్జి పద్మనాభరెడ్డి

ఎమ్మెల్యే పెద్ది గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి
- గ్రామాల్లో బీఆర్‌ఎస్ కమిటీల విస్తృత స్థాయి సమావేశాలు

నర్సంపేటరూరల్/ఖానాపురం, అక్టోబర్ 21: ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి బీఆర్‌ఎస్ కార్యకర్త పని చేయాలని క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం రాజుపేటలో పార్టీ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దితోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమవుతున్నదని తెలిపారు. బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకెళ్తూ పెద్దిని భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సర్పంచ్ దస్రూ, ఎంపీటీసీ వీరన్న, బీఆర్‌ఎస్ నాయకులు సురేశ్, కోతి చలం, రమేశ్, రాజు, శ్రీను, సారంగం, రవి, వెంకన్న పాల్గొన్నారు.

కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

ఖానాపురం: పెద్ది సుదర్శన్‌రెడ్డిని నర్సంపేట ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించేందుకు బీఆర్‌ఎస్ కార్యకర్తలు 40 రోజులపాటు కష్టపడి పని చేయాలని పార్టీ మండల అధ్యక్షుడు మహాలక్ష్మీ వెంకటనర్సయ్య సూచించారు. కొత్తూరులో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేళ్లలోనే నర్సంపేటను అభివృద్ధిలో అగ్రగామికి తీర్చిదిద్దిన ఘనత పెద్దికే దక్కిందన్నారు. సుదర్శన్ రెడ్డికి మరోసారి అవకాశం కల్పిస్తే నర్సంపేటను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతారన్నారు. అ నంతరం కొత్తూరు బీఆర్‌ఎస్ నాయకులు పెద్దికి తమ సంఘీభావం ప్రకటించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామీనాయక్, ఎంపీ పీ ప్రకాశ్‌రావు, బత్తిని శ్రీనివాస్‌గౌడ్, సర్పంచ్ బూస రమా అశోక్, రాజ్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీనియర్ అసిస్టెంట్ నాగశ్రీ

కరెంట్ బిల్లులు డిజిటల్ పేమెంట్స్ ద్వారా చెల్లించాలి

నర్సంపేటరూరల్, అక్టోబర్ 21: గ్రామాల్లో వినియోగదారులు విద్యుత్ బిల్లులను డిజిటల్ పేమెంట్ ద్వారా చెల్లించాలని విద్యుత్ శాఖ సీనియర్ అసిస్టెంట్ నాగశ్రీ కోరారు. శనివారం గుంటూరుపల్లిలో డిజిటల్ పేమెంట్స్‌పై వినియోగదారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ జోగారావు, లైన్‌మెన్ మోహన్, ఆన్‌మ్యాన్డ్ వర్కర్ వెంకటేశ్ పాల్గొన్నారు.

భాంజీపేటలో బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న సత్యనారాయణ

సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చేరికలు

నర్సంపేటరూరల్, అక్టోబర్ 21: రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై చాలామంది బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని ఆ పార్టీ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు. భాంజీపేట నుంచి కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాలు బీఆర్‌ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ అజ్మీరా సాంబయ్య, ఉప సర్పంచ్ అజ్మీరా బాలరాజు, యూత్ అధ్యక్షుడు అజ్మీరా సురేశ్, మాజీ వార్డు సభ్యుడు అజ్మీరా వీరన్న, పిట్టల రాజన్న, నాయకులు దేవేందర్, తోట శ్రీను, వాంకుడోత్ నాగరాజు, అజ్మీరా నెహ్రూలాల్, వాంకుడోత్ అనిల్, బానోత్ సంతోష్, వాంకుడోత్ యాకూబ్, అజ్మీరా రాజన్న, వాంకుడోత్ శివ, కొయ్యల ఇస్తార్‌తోపాటు మరికొంత మందికి ఆయన గులాబీ కండువాలు కప్పారు. కార్యక్రమంలో ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ జయపాల్ రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జీలు పద్మనాభరెడ్డి, నర్సయ్య గౌడ్, కట్ల సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆధునిక విద్యా వ్యవస్థలో మార్పులపై సదస్సు

నర్సంపేట, అక్టోబర్ 21: ఆధునిక విద్యా వ్యవస్థల్లో వస్తున్న మార్పులపై బెంగళూరులో అంతర్జాతీయ సదస్సు జరిగింది. ఇందులో పట్టణంలోని గీతాంజలి విద్యా సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. మూడు రోజులపాటు బెంగళూరులోని ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరిగిన సదస్సులో 30 దేశాల నుంచి 20 వేల మంది విద్యావేత్తలు పాల్గొనగా, గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపెల్లి సుబ్బారావు, డైరెక్టర్లు రచన, సాయి విశ్వనాథ్ బాలాజీ, ప్రతాప్, రామకృష్ణ, ప్రిన్సిపాల్ ప్రవీణ్ కుమార్, నాగమల్లేశ్వర్‌రావు హాజరయ్యారు. ఈ అంతర్జాతీయ సదస్సులో 'హగ్‌ఏ బుక్ చాలెంజ్'పై నర్సంపేటకు చెందిన కవి కాసుల రవికుమార్ మాట్లాడారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ప్రాథమిక విద్యా వ్యవస్థపై ఎంతో శ్రద్ధ వహిస్తున్నారని తెలిపారు. ఫిన్లాండ్, సింగపూర్, జపాన్, అమెరికా విద్యావేత్తలతో తాను చర్చించడం గొప్ప అవకాశంగా భావించానని చెప్పారు.

మృతుల కుటుంబాలకు ప్రజాప్రతినిధుల పరామర్శ

మణిదీప్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేటరూరల్/దుగ్గొండి, అక్టోబర్ 21: మహేశ్వరానికి చెందిన ఫిజియోథెరపిస్టు మాదిరెడ్డి మణిదీప్‌రెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబాన్ని శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పరామర్శించారు. ఇదే గ్రామానికి చెందిన భూక్యా సోమ్లా కుటుంబ సభ్యులను కలిసి ఓదార్చారు. ఆయన వెంట క్లస్టర్ ఇన్‌చార్జి మోతె పద్మనాభరెడ్డి, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ మోతె జయపాల్‌రెడ్డి, యువ నాయకుడు పిన్నింటి దేవేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మచ్చిక రాజుగౌడ్, పార్టీ గ్రామ అధ్యక్షుడు చేరాల గోవర్ధన్, దేవేందర్‌రెడ్డి, మచ్చిక ఐలయ్య, రమేశ్, రవి ఉన్నారు. దుగ్గొండి మండలం బిక్కాజిపల్లికి చెందిన మర్రి విజయ–లింగన్న దంపతుల కూతరు ప్రవళిక ఇటీవల హైదరాబాద్‌లోని హాస్టల్‌లో ఆత్మహత్య చేసుకోగా, బాధిత కుటుంబాన్ని జడ్పీ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పరామర్శించారు. ఆమె వెంట జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పొన్నం మొగిలి, ఎంపీపీ కాట్ల కోమల, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు రాజేశ్వర్ రావు, సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంపీటీసీ బండి జగన్, స్వామి, సురేందర్‌రెడ్డి, రవి ఉన్నారు.

రవిచంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కలిసిన దసరా ఉత్సవ కమిటీ

కరీమాబాద్, అక్టోబర్ 21: రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్రను దసరా ఉత్సవ కమిటీ సభ్యులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేశారు. ఉర్సు రంగలీలా మైదానంలో నిర్వహించనున్న సద్దుల బతుకమ్మ ఉత్సవాలకు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు నాగపురి సంజయ్‌బాబు, ప్రధాన కార్యదర్శి మేడిది మధుసుదన్, కోశాధికారి మండ వెంకన్న, ఉత్సవ సమితి కన్వీనర్ వడ్నాల నరేందర్, ట్రస్ట్ చైర్మన్ వంగరి కోటేశ్వర్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గౌడ సంఘం రాజుపేట నూతన కార్యవర్గం

నర్సంపేటరూరల్, అక్టోబర్ 21: రాజుపేటలో శనివారం గౌడ సంఘం నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గొల్లపల్లి సురేశ్, ప్రధాన కార్యదర్శిగా తడుక శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా కోతి చలం, కోశాధికారిగా దూపటి శ్రీనివాస్, సభ్యులుగా తండ భిక్షపతి, గొల్లపల్లి రాజేశ్వర్, రావుల సారంగం, కోతి చెన్నయ్య, దూపటి రాజేశ్ ఎన్నికయ్యారు.



సురేశ్, శ్రీనివాస్

APGVB ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్

హెడ్ ఆఫీస్: వరంగల్ ప్రాంతీయ కార్యాలయం: వరంగల్

బంగారు ఆభరణముల వేలం ప్రకటన

ఈ క్రింద చూపబడిన ఖాతాదారులు మా శాఖలలో తమ బంగారు ఆభరణముల హామీపై పొందిన అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండ్ నోటీసులు ఇచ్చినను అప్పులు చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది: 30.10.2023 మ॥ 3 గం॥ల నుండి 4 గం॥ల వరకు** ఆయా శాఖలలో బహిరంగ వేలం వేయబడును.

బంగారు ఆభరణముల వేలం మరియు వివరములు

శాఖ పేరు	ఖాతా నెంబరు	రుణగ్రహీత పేరు
[illegible]	73194550368	ఎల్లమ్మ వాసంపెల్లి, భర్త ఐక్క మల్లయ్య, ఇం.నం: 3-13 గుర్రేవుల, ఏటూర్‌నాగరం, ములుగు
డోర్నకల్	73194163164	ధరావత్ రాంబాబు, తండ్రి నరసింహ, పొన్నెకల్ లచ్చ తండా, కామేపల్లి, ఖమ్మం
డోర్నకల్	73194287170	సావిత్రమ్మ, భర్త లింగయ్య కర్నే, ఇం.నెం: 1-45 , రవిగూడెం, డోర్నకల్, మహబూబాబాద్
డోర్నకల్	73203526724	సావిత్రమ్మ, భర్త లింగయ్య కర్నే, ఇం.నెం: 1-45 , రవిగూడెం, డోర్నకల్, మహబూబాబాద్
డోర్నకల్	73194784557	భుక్య అమ్ములు, భర్త బి. ఈరప్ప, ఇం.నెం: 3-198/E, బార్లగూడెం పొన్నెకల్, కామేపల్లి, ఖమ్మం
టేకుమట్ల	73205079158	ర్యాకాల సమ్మయ్య, తండ్రి లసుమయ్య, ఇం.నెం: 1-115, రాఘవపూర్(V) , టేకుమట్ల(M)
టేకుమట్ల	73194726797	పాత సుగుణ, భర్త రవి, ఇం.నెం: 7-5, RK టేకుమట్ల, భూపాలపల్లి జయశంకర్
టేకుమట్ల	73194879427	పాత సుగుణ, భర్త రవి, ఇం.నెం: 7-5, RK టేకుమట్ల, భూపాలపల్లి జయశంకర్
టేకుమట్ల	73209306281	గుజ్జుల సంతోష్, తండ్రి గుజ్జుల లక్ష్మినర్సు, ఇం.నెం: 3-112, కాల్వపల్లె, చిట్యాల్
రాయపర్తి	73193145873	లావుడ్య విజయ్ కుమార్, తండ్రి లావుడ్య బాలోజీ, ఇం.నెం: 5-67, జయరామ్ తండా, రాయపర్తి, వరంగల్
రాయపర్తి	73205309683	భుక్యా బిక్షపతి, తండ్రి లింగ్యా, ఇం.నెం: 2-302, గట్టికల్, రాయపర్తి, వరంగల్
రాయపర్తి	73205310532	భుక్యా బిక్షపతి, తండ్రి లింగ్యా, ఇం.నెం: 2-302, గట్టికల్, రాయపర్తి, వరంగల్
రాయపర్తి	73193119003	పిరాణి వెంకన్న, తండ్రి ఐలయ్య, ఇం.నం.8-111, రాయపర్తి, వరంగల్
రాయపర్తి	73193573160	వల్లకొండ నవ్య, భర్త రవిచందర్, ఇం.నం.1-33, కొండూర్, రాయపర్తి, వరంగల్
రాయపర్తి	73193856569	పనికర ఎల్లయ్య, తండ్రి నర్సయ్య, ఇం.నెం: 4-8, కొలన్‌పల్లి, రాయపర్తి, వరంగల్
ఏనుగల్లు	73203911818	కొర్ర రమేష్, తండ్రి దేవులు, బట్టు తాండ, ఏనుగల్లు, పర్వతగిరి, వరంగల్
పసర	73197640657	బొమ్మగాని శారద, భర్త సాంబయ్య, ఇం.నెం: 1-124, పసర, గోవిందరావుపేట, ములుగు
పసర	73197847346	బానోతు పూర్ణాదేవి, తండ్రి అజ్మీర వీరన్న, ఇం.నెం: 1-29, దంపెల్లిగూడెం, గోవిందరావుపేట, ములుగు
పసర	73201172731	బానోతు స్వరూప, భర్త కాశీం, ఇం.నెం: 7-124-1, గాంధీనగర్, గోవిందరావుపేట, ములుగు
పసర	73211978068	బానోతు స్వరూప, భర్త కాశీం, ఇం.నెం: 7-124-1, గాంధీనగర్, గోవిందరావుపేట, ములుగు
పసర	73209552704	సామ సరోజన, భర్త అప్పి రెడ్డి, ఇం.నెం: 5-115/A, పసర, గోవిందరావుపేట, ములుగు
రేగొండ	73201442075	పెండేల శంకర్, తండ్రి శంకర్, ఇం.నెం: 2-73, SC కాలనీ, భాగిర్థిపేట్, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
రేగొండ	73194034536	పెండాల సునీత, భర్త రవి, రామన్నగూడెం, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
రేగొండ	73194149297	మోరె నరేష్, తండ్రి లింగయ్య, ఇం.నెం: 8-20, రంగయ్యపల్లి , రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
రేగొండ	73194157707	బండి రవి తండ్రి అమ్మయ్య, ఇం.నెం: 10-36, భాగిర్థిపేట, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
రేగొండ	73194224607	కుక్కల రాజు, తండ్రి సారయ్య, ఇం.నెం: 103, తిరుమలగిరి, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
రేగొండ	73205329043	కుక్కల రాజు, తండ్రి సారయ్య, ఇం.నెం: 103, తిరుమలగిరి, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
రేగొండ	73194785120	మొగిల విజేందర్, తండ్రి సూరయ్య, ఇం.నెం: 4-111, SC కాలనీ, తిరుమలగిరి, రేగొండ, జయశంకర్ భూపాలపల్లి
చల్లగరిగె	73193719237	మహింద్ల సాయిలు, తండ్రి దుర్గయ్య, R/o. ఇం.నెం.1-90, చల్లగరిగె గ్రామం, చిట్యాల్ మండలం, జెఎస్ భూపాలపల్లి

షరతులు: 1) ఖాతాదారుల్లో ఎవరైనా బ్యాంకు వారి నోటీసులు ఏ కారణము చేతనైనా అందని యెడల నోటీసు తిరిగివచ్చిన యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 2) ఖాతాదారులు ఎవరైనా మరణించియుండిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) తాకట్టుదారు ఇదే చివరి నోటీసుగా భావించి బకాయిలు చెల్లించగలరు, తదుపరి ఆక్షేపణలు అంగీకరించబడవు. 4) వేలం నందు పాల్గొనదలచినవారు PAN కాపీతో EMD క్రింద **రూ.10,000/-లు తేది: 30.10.2023 ఉ॥ 10 గం॥ల నుండి 11:30 ని॥లలోపు** పైన తెలిపిన ఆయా శాఖలలో చెల్లించి వేలంలో పాల్గొనగలరు. 5) హెచ్చు పాటదారులు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 6) ఎటువంటి కారణం లేకుండా వేలం రద్దు చేయుటకు లేదా వాయిదా వేయుటకు బ్యాంకు వారికి అధికారము కలదు. 7) వివరములకు ఆయా శాఖాధిపతులను బ్యాంకు పని వేళలలో సంప్రదించగలరు.

తేది: 21.10.2023 సం/- రీజినల్ మేనేజర్